ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 271 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం, జనవరి 10 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# 2047 లక్ష్యంగా
# 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ
## క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
## గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది

మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి ..మిగతా 2లో



# శబరిమల ప్రధాన అర్చకుడు అరెస్టు

## ఆలయంలో గోల్డ్ చోరీ అభియోగం
## సిట్ దర్యాప్తులో 11వ అరెస్టు

**న్యూఢిల్లీ, జనవరి 9 (ప్రభాత ఉదయం)**

కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేసు ÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఉన్ని కృష్ణన్ అనే దాత వాటిని సరిచేయించి కొత్త బంగారు ..మిగతా 2లో

# కాలుష్యం ప్రమాదకరం

## 44 శాతం నగరాలు చిక్కుల్లో
## దేశానికి ఇదే నిర్మాణాత్మక సమస్య
## సర్వే నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)**

భారతదేశంలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దేశంలో ఏకంగా 44 శాతం నగరాలు దీర్ఘకాలికంగా తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి. అయితే, ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ కేవలం 4 శాతం నగరాలకు మాత్రమే 'జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం' కింద రక్షణ లభిస్తోందని 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్' తన తాజా నివేదికలో పేర్కొంది. ఇది కేవలం తాత్కాలిక సమస్య కాదని, దేశంలో కాలుష్యం అనేది ఒక నిర్మాణాత్మకమైన సమస్యగా మారిపోయిందని ఆ సంస్థ హెచ్చరించింది. శాటిలైట్ డేటా ఆధారంగా సీఆర్ఈఏ దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించింది. దేశంలోని మొత్తం 4,041 నగరాల్లోని గాలి నాణ్యతను (PM2.5 లెవల్స్) నిశితంగా పరిశీలించింది. ఇందులో ఏకంగా 1,787 నగరాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు తేలింది. కరోనా ప్రభావిత 2020ని ..మిగతా 2లో





# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం

**హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)**

టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో ..మిగతా 2లో



# మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం

## ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన
## కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం


**హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను ..మిగతా 2లో


# విద్వేషాలు పెంచే ప్రయత్నం వద్దు

## కొందరు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారు
## సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుందాం
## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)**



తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు , ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న వివాదాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టతనిచ్చారు. అనవసరంగా తెలుగు జాతి మధ్య విద్వేషాలు పెంచే ప్రయత్నాలు ఎవరూ చేయవద్దని ఆయన హితవు పలికారు. తనకు రాజకీయం కంటే తెలుగు ప్రజల బాధ్యత, వారి ప్రయోజనాలే ముఖ్యమని ఆయన తేల్చి చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో శుక్రవారం నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై మరియు రాష్ట్ర ప్రయోజనాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి విషయంలో కొందరు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. నీళ్లు కావాలా? గొడవలు కావాలా? అని అడిగితే.. కొంతమంది నీళ్లు వద్దు మాకు గొడవలే కావాలని కోరుకుంటున్నారు అని ఆయన పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ ఓ వీరుడు బయలుదేరాడు అంటూ పరోక్షంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని ఉద్దేశించి ..మిగతా 2లో





# లొంగిపోయిన మరో 63 మంది మావోయిస్టులు

2లో..

# మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం

మొదటి పేజీ తరువాయి...

అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.





# శబరిమల ప్రధాన అర్చకుడు అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

పూత తాపడాలను అందిస్తానని తీసుకెళ్లారు. ఆ టైంలో ఈ పనిని పూర్తి చేయడానికి చెన్నైలోని ఓ కంపెనీకి ఇచ్చారు. ఆ రాగ తాపడాలను తొలగించే టైంలో రికార్డుల్లో వాటి బరువును 42.100 కిలోలుగా పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత కనిపించకుండా పోయిందని ఆ కంపెనీ వెల్లడించింది. ఇందులో ఏదో తిరకాసు జరిగినట్లు అధికారులు గుర్తించి, విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణలో ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు నిందితులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

మొదటి పేజీ తరువాయి...

సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి...


వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

# టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

## ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, జనవరి 9 (ప్రభాత ఉదయం)



కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.



# లొంగిపోయిన మరో 63 మంది మావోయిస్టులు

రాయ్‌పూర్ జనవరి 9 (ప్రభాత ఉదయం)

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఏరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.



# విద్వేషాలు పెంచే ప్రయత్నం వద్దు

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టడం వల్ల కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అవసరాలను తీర్చే ప్రాజెక్టులు శాస్త్రీయంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నాకు గొడవలు ముఖ్యం కాదు, తెలుగు జాతి అభివృద్ధి ముఖ్యం అని చంద్రబాబు స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రాలతో సమస్యలు ఉంటే కూర్చుని చర్చించుకోవాలని, అంతేకానీ ప్రజల మధ్య గోడలు కట్టేలా ప్రసంగాలు చేయకూడదని చెప్పారు. అభివృద్ధి విషయంలో రెండు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగాలని, అప్పుడే తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రేవంత్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. పొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలను కొనసాగిస్తూనే పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నీళ్ల విషయంలో రాజకీయ లబ్ధిని చూడటం మానుకోవాలి. మాకు పొరుగు రాష్ట్రాలతో పంచాయితీలు పెట్టుకోవడం కంటే సమస్యల పరిష్కారమే ముఖ్యం అని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన తెలంగాణ ప్రాజెక్టులకు పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుపడవద్దని కోరారు. మీకు పంచాయితీలు కావాలా? నీళ్లు కావాలా? అని ఎవరైనా అడిగితే.. నాకు, నా తెలంగాణకు నీళ్లు మాత్రమే కావాలని చెబుతాను అని ఆయన పేర్కొన్నారు. వివాదాల కంటే శాశ్వత పరిష్కారాలకే మొగ్గు చూపుతామని స్పష్టం చేశారు.

# కాలుష్యం ప్రమాదకరం

మొదటి పేజీ తరువాయి...

మినహాయించి, గత ఐదేళ్లుగా (2019-2024) ఈ నగరాల్లో కాలుష్యం జాతీయ ప్రమాణాలను మించిపోయింది. అంటే దేశంలోని 44 శాతం నగరాల ప్రజలు ప్రతిరోజూ విషాన్ని పీల్చుకుంటున్నారు. 2025 అంచనాల ప్రకారం దేశంలో అత్యంత కాలుష్య నగరాల జాబితాను నివేదిక విడుదల చేసింది. దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా బైర్నిహాట్ (అసోం) నిలిచింది(100 'స్త్ర/ఎట). దేశ రాజధాని ఢిల్లీ రెండో స్థానంలో ఉంది (96 'స్త్ర/ఎట). ఘజియాబాద్ (ఉత్తర్ ప్రదేశ్) మూడో స్థానంలో నిలిచింది (93 'స్త్ర/ఎట). వీటి తర్వాత నోయిడా, గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, భివాడి, హాజీపుర్, ముజఫర్‌నగర్, హాపుర్ నగరాలు టాప్-10లో ఉన్నాయి.

### ప్రభుత్వ పథకం విఫలం?

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని నివేదిక స్పష్టం చేసింది. కాలుష్యం బారిన పడ్డ 1,787 నగరాల్లో, ఎన్‌సీఏపీ జాబితాలో ఉన్నవి కేవలం 67 మాత్రమే. అంటే 96 శాతం కాలుష్య నగరాలను ఈ పథకం పట్టించుకోవడం లేదు. మొత్తం మీద కేవలం 130 నగరాలను మాత్రమే ఎన్‌సీఏపీ కవర్ చేస్తోంది. మెజారిటీ నగరాలు క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్ పరిధికి దూరంగా ఉండిపోయాయి. రాష్ట్రాల వారీగా చూస్తే యూపీలో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది. అత్యధికంగా 416 కాలుష్య నగరాలు ఉత్తర్‌ప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఆ తర్వాత రాజస్థాన్ (158), గుజరాత్ (152), మధ్యప్రదేశ్ (143) ఉన్నాయి. పంజాబ్, బీహార్‌లలో చెరో 136 నగరాలు, పశ్చిమ బెంగాల్‌లో 124 నగరాలు కాలుష్యంలో మగ్గుతున్నాయి. నిధుల వినియోగంలోనూ భారీ లోపాలు ఉన్నట్లు సీఆర్ఈఏ ఎత్తిచూపింది. ఎన్‌సీఏపీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.13,415 కోట్లు విడుదల చేశారు. ఇందులో 74 శాతం నిధులు (రూ.9,929 కోట్లు) ఖర్చు చేశారు. కానీ ఇందులో 68 శాతం డబ్బును కేవలం రోడ్ల మీద దుమ్మును తొలగించడానికే వాడారు. వాహనాల కాలుష్య నివారణకు 14 శాతం, చెత్త దహన నివారణకు 12 శాతం వాడారు. అసలైన కాలుష్య కారకాలైన పరిశ్రమలు, ఇళ్లలో వాడే ఇంధనాల నియంత్రణకు 1 శాతం నిధులు కూడా కేటాయించలేదు.

### పీఎం10లో ఢిల్లీనే టాప్

పీఎం10 కాలుష్యం విషయంలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ఢిల్లీలో జాతీయ ప్రమాణాల కంటే మూడు రెట్లు ఎక్కువ కాలుష్యం (197 'స్త్ర/ఎట) నమోదైంది. ఘజియాబాద్, గ్రేటర్ నోయిడా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఎన్‌సీఏపీ వల్ల కేవలం 23 నగరాల్లో మాత్రమే 40 శాతం మేర కాలుష్యం తగ్గింది. మరో 23 నగరాల్లో కాలుష్యం తగ్గకపోగా, బాగా పెరిగింది. సీఆర్ఈఏ విశ్లేషకుడు మనోజ్ కుమార్ పలు కీలక సూచనలు చేశారు. "శాస్త్రీయ పద్ధతిలో సంస్కరణలు తేవాలి. కేవలం దుమ్ము మీద కాకుండా, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్ వంటి వాయువుల నియంత్రణపై దృష్టి పెట్టాలి. ఎన్‌సీఏపీ జాబితాను సవరించాలి. పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలపై కఠినమైన ఆంక్షలు విధించాలి" అని ఆయన సూచించారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

## గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు

## గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 9 (ప్రభాత ఉదయం)

స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్గ÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# చైనా మాంజా నిషేధంపై జన చైతన్యం



చైనా మాంజా ను వాడం అంటు ప్రతిజ్ఞ చేస్తున్న పుర ప్రముఖులు




చైనా మాంజా వల్ల కలిగే అనర్థాలను వివరించే పోస్టర్ ను గోడకు అతికిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అటవీ శాఖ సిబ్బంది





సంక్రాంతి పండుగ కు నూలు దారంతో గాలిపటాలు ఎగురవేద్దాం అంటు పోస్టర్ ను పట్టుకున్న బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి

### అమ్మితే జైలు శిక్ష.. వాడిన వారిపై కేసులు

బుద్వేల్, జనవరి 9 (ప్రభాత ఉదయం) : పక్షులకు, మనుషులకు ఉరితాడుగా మారుతున్న సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ చైనా మాంజా నిషేధాన్ని పకడ్బందిగా అమలు చేయడానికి ప్రజలు తమతో సహకరించాలని రాజేంద్రనగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ తుల శ్రీనివాస్ కోరారు. నూలు దారం కాకుండ సింథటిక్ గ్లాస్ కోటెడ్ దారాన్ని అమ్మిన వారికి జైలు శిక్ష తప్పదని ఏసీపీ హెచ్చరించారు. ఈ ప్రమాదకరమైన మాంజా ను వాడిన వారిపై కూడా చట్టపరమైన కేసులు తప్పవని స్పష్టం చేశారు. జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో హైదర్ గూడ డివిజన్ పెద్ద తాళ్లకుంట పార్కులో చైనా మాంజా నిషేధంపై శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన జన చైతన్య కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలను తెలియజేసే వాల్ పోస్టర్ లను గోడలకు అంటించారు. ఈ సందర్భంగా అటవీశాఖ రూపొందించిన పోస్టర్ లను స్థానికులకు పంపిణీ చేశారు. చైనా మాంజా అమ్మినా, వాడినా వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. చైనా మాంజా నిషేదం అమలుకు సహకరిస్తామని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ మ్యాడం మదుసూదన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చైనా మాంజా కారణంగా 150 నుంచి 200 పక్షులు మరణిసు బిన్నాయన్నారు. ప్రతి యేటా ఒకరు లేదా ఇద్దరు మనుషులు చైనా మాంజా ప్రమాదాలకు గురై మరణిస్తున్నారన్నారు. అందుకే ప్రభుత్వం చైనా మాంజాను నిషేదించిందన్నారు. చైనా మాంజ వాడకానికి యువత దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి , ఎం కొమురయ్య. బొక్క బాల్ రెడ్డి , ఎస్ వెంకటేశ్, కాడెం సుదాకర్, నల్లింగ్ రమేశ్, ఏం బాస్కర్ గౌడ్, షాబాద విజయ్ కుమార్ , జర్నలిస్టులు ఎ భీమయ్య, పి.సూర్యనారాయణ, ఎం బాలసుబ్రమణ్యం, యు శ్రీకాంత్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.




ఎం భాస్కర్ గౌడ్




ఎం రామేశ్వర్ రావు

**యువత చైనా మాంజా కు దూరంగా ఉండాలి : ఎం భాస్కర్ గౌడ్, అత్తాపూర్**

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే యువత చైనా మాంజాకు దూరంగా ఉండాలి. చైనా మాంజా వాడకం వల్ల పక్షులు గాయపడుతున్నాయి. మనుషులకు ఇబ్బందిగానే ఉంది. యువత ఆలోచించి నూలు దారాలతో చేసిన మాంజాను మాత్రమే వాడాలి.

**సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి: ఎం రామేశ్వర్ రావు, హైదర్ గూడ**

సంక్రాంతి పండుగ అంటే సంతోషాల పండుగ ఆ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. చైనా మాంజా ను వాడి పక్షులకు, మనుషులకు హాని కలిగించి తాము ఇబ్బందులు పడే బదులు స్వదేశీ మాంజాను వాడటం మంచిది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తోకల శ్రీనివాస్ రెడ్డి

## రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్‌లో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, జనవరి 9 (ప్రభాత ఉదయం) : శివారు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లను విభజించి తీసుకువస్తున్న కార్పోరేషన్లను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటేదాన్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రేటర్ లో డివిజన్లు, జోన్లు హైదరాబాద్ కార్పోరేషన్ ఏర్పాటు మజ్లిస్ పార్టీకి అనుకూలంగా ఉండేటట్లు ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ విధానాన్ని బీజేపీ తీవ్రంగ వ్యతిరేకిస్తుందన్నారు. మైలారేవుపల్లి డివిజన్ ను రెండు గా చీల్చి మజ్లిస్ కు అనుకూలంగా మార్చారన్నారు. నాలుగు డివిజన్లు కావాల్సిన శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లు మాత్రమే చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రాం తాలన్నింటిని కలిపి రాజేంద్రనగర్ జోన్ గా చేసి, సైబరాబాద్ లో కలపాల్సింది పోయి హైదరాబాద్ కార్పోరేషన్ లో కలవడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అది మజ్లిస్ పార్టీకి అనుకూలం కోసమే చేస్తున్న కుట్ర అని గుర్తు చేశారు. 300 డివిజన్లను ఒకే కార్పోరేషన్ గా ఉంచాలని, లేని పక్షంలో 100 డివిజన్ల చొప్పున మూడు కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మజ్లిస్ పైన అంత ప్రేమ ఉంటే 100 డివిజన్లతో కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి వారికి అప్పచెప్పాలన్నారు. అలా కాకుండ రాజేంద్రనగర్ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పోరేషన్ లో కలపాలని చూస్తే ఊరుకునేదిలేదని 'హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్లు హైదరాబాద్ లో కలుపుతున్నా, పోలీస్ డివిజన్లను హైదరాబాద్ లో కలిపినా నోరు మెదపని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మనకు అవసరమా ...? అని ప్రజలను ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పోరేషన్ లో, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కలుపుతుంటే అసెంబ్లీ లో నోరు మెదపని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అసెంబ్లీ జరుగుతున్న సమయం లో విదేశాలకు వెళ్లడం బాధాకరమన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యలపై మాట్లాడని ఎమ్మెల్యే ఎందుకు అని ప్రశ్నించారు. వార్డుల, జోన్ల విభజన కుట్ర పూరితమైనదని, దీని వెనుక దారుసలాం మజ్లిస్ పార్టీ హస్తం ఉందని, అందుకు ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ కూడా సహకరిసు న్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నోరు విప్పాలన్నారు. రాజేంద్రనగర్ జోన్ ను సైబరాబాద్ కార్పొరేషన్లోనే కలుపాలని, పోలీస్ డివిజన్లను కూడా సైబరాబాద్ లోనే ఉంచాలన్నారు. దీనిపై అన్ని పార్టీలతో కలసి ప్రజా ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు జోగి రవి, అడికె జనార్దన్, రావుల భాస్కర్, పి.సం తుగౌడ్, సి.బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ సర్కిల్ క్రీడా పుట్ బాల్ విజేత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు

మహబూబ్ నగర్, జనవరి 9(ప్రభాత ఉదయం) నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభివనవ్ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ ట్రాన్స్కో, డిస్కమ్ ఇంటర్ సర్కిల్ క్రీడా పుట్ బాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు విజేతగా నిలిచింది శుక్రవారం పైనల్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, నిజామాబాద్ జిల్లా జట్లు తలపడగా ఉమ్మడి మహబూబ నగర్ జిల్లా జట్టు విజేతగా నిలిచిందిఅబశ్రీశ్రీ. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టులో గద్వాలకు చెందిన విద్యుత్ ఉద్యోగస్తుల్లో ఏఈ రామాంజనేయులు, సబ్ ఇంజనీర్ శ్రీధర్, లైన్మెన్ టి నగేష్, లైన్మెన్ ఎం మురళి ఏఎల్ఎం జయసింహా, జేఎల్ఎం రాజశేఖర్ ప్రాతినిధ్యం వహించారుఅబశ్రీశ్రీ.



## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మ, షాదీ ముబారక్ పథకాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. 194 మంది లబ్ధిదారులకు ఒక కోటి 94 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**

పటాన్ చెరు, జనవరి 9 (ప్రభాత ఉదయం): పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మ, షాదీ ముబారక్ పథకాలు వరంగా మారాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని అమీన్ పూర్, రామచంద్రపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్ చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని 194 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 94 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దళారుల ప్రమేయం లేకుండా సంక్షమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మ కొండంత ఆసరగా నిలుస్తోందని తెలిపారు.



## పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 9(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం జాంపల్లి మండల ప్రజాపరిషత్ స్కూల్ లో సంక్రాంతిని పురస్కరించుకుని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను హెచ్ఎం రేవతి ఆధ్వర్యంలోఅబశ్రీశ్రీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణంలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండుగ గురించి హెచ్ఎం వివరించారు.



## ముగిసిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి9(ప్రభాత ఉదయం)కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ వైజ్ఞానిక ప్రదర్శనలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. 3 రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనలో రాష్ట్ర నలుమూలల నుండి 33 జిల్లాలకు చెందిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఎగ్జిబిషన్లో తమ తమ ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జాతీయ స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి విద్యార్థులతో పాటు గద్వాల జిల్లాకు చెందిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ విద్యార్థులు హాజరై తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఏడు విభాగాల్లో ప్రదర్శించిన ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను విద్యార్థులు వివరిస్తూ అవగాహన కల్పించి, అందరి మన్ననలుపొందారు.



## మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి9(ప్రభాత ఉదయం)బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి మిత్రబృందం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం గద్వాల జిల్లా ఆసుపత్రిలో రోగుల బందువులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మిత్రబృందం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లపాడు మాజీ సర్పంచ్ ప్రతాప్, నాయకులు చక్రధర్ రెడ్డి, జాంపల్లి భరత్ సింహ్మారెడ్డి, మున్నూరు వీరారెడ్డి, లక్ష్మ రెడ్డి భీంపురం ఉపసర్పంచ్ రాజశేఖర్, యూత్ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 9(ప్రభాత ఉదయం) నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిపాదిత కళాశాలల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.మే నెలలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు ఎస్పి శంకర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఈ కళాశాలల భవనాలను ప్రతిపాదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళాశాలల్లో తరగతి గదులు, నీటి వసతి, విద్యుత్, సీసీ టీవీ కెమెరాల పరిస్థితి, ఇతరత్రా సౌకర్యాలపై సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టర్ మాట్లాడారు. అదనపు ఎస్పి శంకర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



పటాన్ చెరు, జనవరి 9 (ప్రభాత ఉదయం): శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. అన్ని తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ కొత్వాల్ హరిక్రిష్ణా రెడ్డి మార్గదర్శకత్వంలో, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు మేనేజ్‌మెంట్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ, రంగవల్లులు, చిత్రలేఖనం, రైతుల ప్రాముఖ్యతను చాటిచెప్పే నాటికలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. రైతు ప్రాధాన్యత, భారతీయ సంస్కృతి విలువలు విద్యార్థులకు తెలియజేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్ 2025తో గ్రామీణ అభివృద్ధి: ఎంపీ డీకే అరుణ



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 9(ప్రభాత ఉదయం) వికసిత్ భారత్ లక్ష్యంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ.. మరింత మెరుగు పరుస్తూ.. విబిఅబశ్రీశ్రీ జీ రామ్ జీ బిల్లును కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు.శుక్రవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్ 2025 ను ప్రవేశపెట్టిందన్నారు. ఇది గ్రామీణ ఉపాధి విధానంలో కీలకమైన మార్పును సూచిస్తుంది అని అన్నారు, పాత పథకం కంటే మెరుగైన నైపుణ్య అభివృద్ధి, పారదర్శకత, గ్రామీణ మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంతో అనుసంధానించబడింది అని అన్నారు. 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచిందన్నారు.

**గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరు పథకానికి ఉన్నా, ఎప్పుడైనా ఉపయోగించారా..?**

.కూలీలకు పని పూర్తయిన 15 రోజుల వ్యవధిలో వేతనం చెల్లించాలని, పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు కేంద్రం తీసుకువచ్చింది అని గుర్తు చేశారు.మహాత్మ జాతీయ ఉపాధి పథకం అనేది కేవలం కరువు కాలంలో ఆదుకునే పథకంగా ఉంటే, వీబీ-జీ రామ్ జీ చట్టం గ్రామీణ భారతాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే ఒక సమగ్ర అభివృద్ధి ప్రణాళికగా అభివర్ణించారు.కొత్త చట్టం అమలులో భాగంగా పూర్తిస్థాయి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఆధునిక సాంకేతికతను, బయోమెట్రిక్ హాజరును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు బదిలీ (డిబిటి) అయ్యేలా కఠిన నిబంధనలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం పై బురద జల్లే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు.

ఉపాధి పనులను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది అని తెలిపారు.మహాత్మా గాంధీ చివరి పలుకులు ఈ పథకం పేరులో ఉన్నాయని అన్నారు.మహాత్మా గాంధీ కి.. కాంగ్రెస్ అగ్ర నాయకతంలో ఉన్న నేతలకు ఎటువంటి బంధం లేదు అని ఇప్పుడు ఉన్న గాంధీలు మహాత్మా గాంధీ కుటుంబ సభ్యులు కాదు అని తెలిపారు. ఇంకా గాంధీ పేరు పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు.

గ్రామాల అభివృద్ధి జరుగుతేనే.. రాష్ట్రా అభివృద్ధి.. దేశ అభివృద్ధి సాధ్యం అని అన్నారు.స్వచ్ భారత్ లో గాంధీ జీ ఫోటో ఉంటుంది అని

మహాత్మా గాంధీకీ బీజేపీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ఈ పథకాన్ని రాజకీయం చేయాలనే దుర్బుద్ధితో ఉంది.ఉమ్మడి పాలమూరు జిల్లాకు వరప్రదాయినిగా మారిన జూరాల ప్రాజెక్ట్ జూరాల ప్రాజెక్ట్ నిర్వహణ సరిగా లేక.. జూరాల ఆయుష్షు తగ్గుతుంది అని అన్నారు.

జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం బ్రిడ్జి నిర్మాణం చేయాలని, లేదంటే ప్రాజెక్ట్ కే ప్రమాదమని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అని అన్నారు.ఇరిగేషన్ బ్రిడ్జి కాకుండా.. రోడ్లు భవనాల శాఖ బ్రిడ్జి గా దానిని మార్చారు.. దీని వల్ల జూరాల ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందనారు.జూరాల ప్రాజెక్టు కూలిపోయిన మాకు పట్టదు అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు.అవగాహన ఉండి ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నారా.. అవగాహన రహిత్యంగా సలహాలు ఇస్తున్నారా అర్థం కావడం లేదు అని అన్నారు.ఈ అంశం ఇరిగేషన్ అధికారులు, సీఎం రేవంత్ రెడ్డిఅబశ్రీశ్రీ దృష్టికి తీసుకువెళ్లారా.. బ్రిడ్జి ఎందుకు మంజూరు అయ్యిందనేది సీఎం కి అసలు తెలుసా.లేదా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడురామాంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి ,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,తదితరులు ఉన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఆపన్న హస్తం:

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు, జనవరి 9 (ప్రభాత ఉదయం): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్ పూర్ కి చెందిన కటకం శాలిని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శాలిని వైద్యానికి మూడు లక్షల 50 వేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాలిని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎల్ఓసి పత్రాలను అందజేశారు.



# గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు

పటాన్ చెరు, జనవరి 9 (ప్రభాత ఉదయం): ముందస్తు సంక్రాంతి వేడుకలను గీతాంజలి రోబోటిక్ పాఠశాలలో సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ , గౌరి రేగొండ, ఉపాధ్యాయినిలు మరియు మేనేజ్మెంట్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ,రైతుల ప్రాముఖ్యతను చాటిచెప్పే , ప్రసంగాలతో అలరించారు. భారతీయ సంస్కృతి, రైతుల ప్రాధాన్యత, విలువలు విద్యార్థులకు తెలియజేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

పటాన్ చెరు, జనవరి 9 (ప్రభాత ఉదయం):సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులతో రాములు నాయక్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా క్షేత్రంలో రాములు నాయక్ మరెన్నో పదవులను అలంకరించాలని చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నరసింహరాజు, స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, చంద్రారెడ్డి, మాజీ వార్డు సభ్యులు భాస్కర్, యువజన నాయకులు నరేందర్, సాయి, సందీప్తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులతో..కలెక్టరెట్‌లో సంక్రాతి వేడుకలు

**అలరించిన ముగ్గులు**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలే ముఖ్య అంశాలు**

**ప్రతీ ముగ్గును తిలకించిన కలెక్టర్, డీసీపీ, వారి సతీమణులు**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09(ప్రభాత ఉదయం): జిల్లా లో సంక్రాతి సంబరాలు ముందుగానే మొదలయ్యాయి. శుక్రవారం కలెక్టరెట్‌లోటిఎన్జిఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగవల్లు ల కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వారి సిబ్బంది వేసిన రంగవల్లు లతో కలెక్టరెట్ సుందరంగా ముస్తాబు అయ్యింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ వారి సతీమణులు స్వయం గా ప్రతీ ముగ్గుని తిలకించి సంబంధిత శాఖ వారు తీసుకున్న అంశాలను వివరిస్తూ వేసిన రంగవల్లు లను చూసి మురిసి పోయి ఉద్యోగులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వారి సతీమణి సయ్యద్ ఆమ్రిన్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, వారి సతీమణి సరిత పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రంగవల్లు లతో ఆనంద కోలహలంగా కలెక్టరెట్ కనపడుతుందన్నారు. ఎవరి శాఖలకు వారు పరిమితం కాకుండా రంగవల్లు లలో కూడా ఇతర శాఖల సంక్షేమ పథకాలను ఆవిష్కరిస్తూ రంగవల్లు లు వేయడం పట్ల జిల్లా అభివృద్ధి లో అన్ని శాఖల భాగస్వామ్యం ప్రాధాన్యత ను తెలపడం అభినందనీయం అన్నారు. ఇదే టీమ్ వర్క్ తో గ్రామ, మండల, జిల్లా స్థాయి లో పని చేయాలనీ కలెక్టర్ కోరారు. ఇదే ఉత్సాహం తో సంక్రాతి పండుగ ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ సతీమణి డాక్టర్ సయ్యద్ ఆమ్రిన్ మాట్లాడుతూ. సంక్రాతి పండుగ అంతా ఉద్యోగులు వేసిన రంగవల్లు లోనే కనపడిందన్నారు. జిల్లా ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ. అందరూ వారి వారి కుటుంబ సభ్యులతో సంతోషం గా పండుగ ను జరుపుకోవాలని కోరారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ. ప్రతీ శాఖ పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల ను ప్రతిబింబిస్తూ రంగవల్లు లు వేయడం చాలా గొప్ప విషయమన్నారు. అనంతరం రంగవల్లుల పోటీలో ప్రథమ బహుమతి విద్యుత్, పంచాయితీ రాజ్, మెడికల్ అండ్ హెల్త్ శాఖ, ద్వితియ బహుమతి వ్యవసాయ శాఖ, పోలీస్, జనగాం ప్రభుత్వ ఆసుపత్రి, తృతీయ బహుమతి పొందిన జిల్లా రవాణా శాఖ, ఎంసిఎచ్, బిసి వెల్ఫేర్ ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేసారు. స్పెషల్ బహుమతి గా కలెక్టరెట్ శానిటేషన్ సిబ్బంది ఉద్యోగులకు అందించారు. చివరగా టిఎన్జిఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ, టీజీవో అధ్యక్షులు, కార్యదర్శి, టిఎన్జిఓ యూనియన్ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.



రంగవల్లు లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల కటౌట్లకు హార్పిక్‌తో శుభ్రం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ నాయకులారా కబడ్ధార్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 08 (ప్రభాత ఉదయం) : మా తెలంగాణ జాతిపిత కెసిఆర్, కేటీఆర్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని, మీరు మా అదినాయకుని కట్ అవుట్ ను ఉరితీశారు కానీ మా కెసిఆర్ ఒక్క పిలుపునిస్తే సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని తరిమి తరిమి కొడతామని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హెచ్చరించారు. శుక్రవారం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, నిన్న జనగామలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ప్రదర్శించిన అత్యుత్సాహం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కట్ అవుట్ లను ఉరి తీసి, హార్పిక్ తో కట్ అవుట్ లను కడిగి నిరసన తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో అశోక్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమయిందని, రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పక్కనబెట్టి ప్రతీ క్షణం కెసిఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని, ఇకనుండి ఆ మాటలను సాహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి తిడితే మేము వంద మాటలు తిట్టడానికి సిద్ధమయ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ టౌన్ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు ఎండి.అన్వర్, తిప్పారపు విజయ్ ,ఎండీ జానీ, నల్ల వినోద్,నోముల శ్రవణ్ , చెన్నూరి వంశీ, కన్నారపు వంశీ, కర్రె అరుణ్, ఇరుగు సిద్ధులు, ప్రశాంత్, ఎండి.రిజ్వాన్, నర్ర నవీన్, కన్నెబోయిన నరేష్, ప్రసాద్ , ఎండి.యాకుబ్, హంజాద్, యాకూబ్, దండు ఉపేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



హార్పిక్ తో కడుగుతున్న బిఆర్ఎస్ నాయకులు

## జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంలో డీసీసీ కమిటీలదే కీలక పాత్ర

**టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్**

**టీపీసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తో సమావేశమైన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09 (ప్రభాత ఉదయం) : జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంలో డీసీసీ కమిటీలదే కీలక పాత్ర అని టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో డీసీసీ కమిటీలతో జరిగిన సమావేశంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, డీసీసీ కమిటీ ఎన్నికల పై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూర్తి బాధ్యతతో వ్యవహరించా లని సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలను సమన్వయం చేస్తూ సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎన్నికల విజయానికి కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి వార్డు, ప్రతి డివిజన్ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుతూ ప్రజల మధ్యకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే డీసీసీ కమిటీ ఎన్నికల విషయంలో పార్టీ మార్గదర్శకాలకు అనుగు ణంగా, సమర్థవంతమైన, ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులతో కమిటీని బలోపేతం చేయాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంలో డీసీసీ కమిటీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ నెల 20 నుంచి 30 వరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి, కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై కీలక చర్చలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ జరిపారని జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ లు తెలిపారు



మీనాక్షి నటరాజ్ ను కలిసిన ధన్వంతి లక్ష్మీనారాయ ణ నాయక్

# పారంపర్య వైద్యాన్ని ప్రభుత్వం గుర్తించేలా వైద్యం చేయాలి

## దొంత యాత్రి మహా ఋషి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 09 ( ప్రభాత ఉదయం ):- పారంపర్య వైద్యాన్ని ప్రభుత్వం గుర్తించేలా ప్రజలకు వైద్య సేవలు అందించాలని కారం వైద్య రాష్ట్ర అధ్యక్షులు దొంత యాత్రి మహా ఋషి అన్నారు. శుక్రవారం అల్వాల్ యాదమ్మ నగర్ లో పారంపర్య వైద్య మహా సంఘం , తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య రఘుపతి పంతులు, వైద్య సజ్జన రమేష్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం భారతీయ సనాతన ఆయుర్వేద సిద్ధ వైద్యుని ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా వారు పారంపర్య వైద్యాన్ని ప్రభుత్వం గుర్తించేలా వైద్య సేవలను అందించాలని అన్నారు. పారంపర్య వైద్య మహా సంఘం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశామని చెప్పారు. పారంపర్య వైద్య మహా సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి , ఆయుష్ డిపార్ట్మెంట్ దృష్టికి పారంపర్య వైద్యం యొక్క విశిష్టతను వారి నోటీస్ కు తీసుకొని వెళ్లాలన్నారు. ఎవరికి ఎన్ని భావజాలాలు ఉన్నా మనకంటూ ఒకటే ఎజెండా ఉండాలని పారంపర్య వైద్యాన్ని ప్రభుత్వం గుర్తింపు తీసుకొచ్చేలా ప్రయత్నం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వైద్య దొంత యాత్రి మహా రుషి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు , రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంచి శ్రీనివాస్ , చావ భానుప్రసాద్, కార్యనిర్వాహణ కార్యదర్శి పండిట్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి అయిత రాజయ్య, పి రామకృష్ణయ్య, రాష్ట్ర కోశాధికారి తోవిటి దుర్గారాణి, ఉప కోశాధికారి వేమరాజు అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాహిదలి, చిదురాల రవీందర్, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి ఎం.పద్మారావు, బొబ్బిలి మోహన్, బుర్ర రామారావు తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపురంలో 28 గొర్రెల అపహరణ

గద్వాల జిల్లా ప్రతినిధి(కేటిదొడ్డి) జనవరి 9(ప్రభాత ఉదయం) మంద నుంచి 28 గొర్రెలను అపహరించుకెళ్లిన ఘటన కేటిదొడ్డి మండలం మల్లాపురంలో చోటు చేసుకుంది. వివరాలు.. మల్లాపురంకు చెందిన పెద్ద తిమ్మప్ప కుటుంబ సభ్యులు చాలా కాలంగా సుమారు 67 గొర్రెల మందను మేపుతూ జీవనం సాగిస్తున్నారు. రోజూ గొర్రెల మంద వద్దనే పడుకునే పెద్ద తిమ్మప్పఅబశ్రీశ్రీ కుమారుడు తిరుమలేష్ గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. శుక్రవారం పొలం దగ్గరకు వెళ్లగా గొర్రెల మందలో నుంచిఅబశ్రీశ్రీ 28 పొట్టేళ్లు , గొర్రెలు అపహరించికెళ్లినట్లు, భారతమాలఅబశ్రీశ్రీ రహదారి పక్కనే ఉండటంతో గుర్తు తెలియని దుండగులు గొర్రెలను వాహనంలోకి ఎక్కించుకుని ఉడాయించినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. కుటుంబఅబశ్రీశ్రీ సభ్యులు, బంధువులతో కలసి గాలింపు చేపట్టగా గొర్రెల జాడ తెలియరాలేదని బాధిత కాపరులు వాపోయారు. అపహరించుకెళ్లిన జీవాల విలువ రూ.4 లక్షలకు పైగా ఉంటుందని కన్నీంటి పర్యంతమయ్యాడు. బాధితులు కేటిదొడ్డి పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ పి.శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుడు వీరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 9(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం జాంపల్లి మండల ప్రజాపరిషత్ స్కూల్ లో సంక్రాంతిని పురస్కరించుకుని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను హెచ్ఎం రేవతి ఆధ్వర్యంలోఅబశ్రీశ్రీ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణంలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండుగ గురించి హెచ్ఎం వివరించారు.



కళాశాల అధ్యాపకులతో ముఖ్య అతిధి బాల లత

# ఘనంగా శ్రీవశిష్ట జూనియర్ కాలేజీ ఇన్స్పైరు కార్యక్రమం

శేరిలింగంపల్లి : జనవరి 9,(ప్రభాత ఉదయం) మియాపూర్ మాతృశ్రీ నగర్ లోని శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన పట్ల అవగాహన కల్పించేందుకు “ఇన్స్పైరు అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సివిల్స్ మెంటర్, మోటివేషనల్ స్పీకర్ బాల లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఐఐటి, ఎన్ఎన్, ఐటిఎన్ మెడికల్ వంటి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించు కోవాలని ఇందుకోసం లక్ష్య సాధనకు నిరంతర కృషి క్రమశిక్షణ తప్పనిసరిగా అవసరమని ఆమె తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. తన స్వంత జీవిత ప్రయాణాన్ని ఉదాహరణగా వివరించి వైకల్యాలను జయించి విజయం సాధించవచ్చని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బాల లత ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. తమలో ఉన్న అనుమానాలను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కళాశాల చైర్మన్ లింగమనేని ప్రమీలా రాణి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాల ద్వారా మానసిక ధైర్యం పోటీతత్వం పెంచడమే కాకుండా జీవితంలో ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లవచ్చని తెలిపారు. విద్యార్థులకు తమ సందేశం ద్వారా భవిష్యత్తుకు బాటలు వేసిన బాలలత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాల లత వంటి స్ఫూర్తిదాయక వ్యక్తులు విద్యార్థుల మధ్యకు రావడం వల్ల వారికి సరైన దిశానిర్దేశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రమీలా రాణి తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్

# ఉజ్వలతో బాలికల భవితకు భరోసా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09(ప్రభాత ఉదయం): ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి పోష్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 ( నివారణ, నిషేధం, పరిష్కారం ) మీద మహిళా ఉద్యులకు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాన్ఫరెన్స్ హల్ లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరై న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారాల కోసం రూపొందించిన పోష్ చట్టాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. జిల్లాలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మహిళలకు తాము పనిచేసే ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని తెలిపారు. 70 శాతం మంది జిల్లా లో మహిళా ఉద్యోగులు ఉన్నారని ఈ చట్టం మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణం లో విధులు నిర్వహణ తో పాటు మహిళా ఉద్యోగుల భద్రత కూడా ముఖ్య మని తెలిపారు. క్షేత్ర స్థాయి లో ఈ చట్టం మీద అవగాహన కల్పించాలని, ఇంటర్నల్ కమిటీ లు అన్ని గ్రామ, మండల స్థాయి లో పూర్తి స్థాయి లో అన్ని చోట్ల ఏర్పాటు కావాలన్నారు. చట్టంలో ఉన్న ప్రతి అంశం మీద ఎంసిఎచ్ఆర్డి నుండి వచ్చిన రీసోర్స్ పర్సన్ మాధురి మహిళా ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం.. జిల్లా విద్య, వైద్య, డిఆర్డిఓ, డిడబ్ల్యూఓ, పోలీస్ తదితర శాఖల అధికారుల సమన్వయము తో ఆడపిల్ల లను కాపాడుకునేందుకు రూపొందించిన ఉజ్వల కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్, డీసీపీ, వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత శాఖల పరిధిలో ఆడపిల్ల ల సంరక్షణ తో పాటు, వారి ఉజ్వల భవిష్యత్ కు తోడ్పాటు అందించనున్నారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ కోదండరాములు, డిఆర్డిఓ, వివిధ శాఖలకి చెందిన మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.




సమావేశం లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09(ప్రభాత ఉదయం): జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పీసీ, పీఎన్డీటీ చట్టం–1994 పై శుక్రవారం జిల్లా స్థాయి సముచిత అధికారి రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్.. జిల్లాలో పీసీ, పీఎన్డీటీ చట్టం అమలుపై సమీక్ష నిర్వహించి. లింగ ఆధారిత గర్భస్థ శిశు లింగ నిర్ధారణను అరికట్టేందుకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాల పనితీరు, నమోదు స్థితి, తనిఖీలు, రికార్డుల నిర్వహణ, చట్ట ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలను వివరంగా సమీక్షించారు. చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించేలా నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్ధారణ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బాలికల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డిసిపి రాజా మహేంద్ర నాయక్ , జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డాక్టర్ కె.మల్లికార్జున్ రావు, ఆరోగ్య శాఖతో పాటు ఇతర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# విద్యార్థినులకు సంక్రాంతి కానుకగా డ్రెస్సుల పంపిణీ

## ప్రముఖ వైట్ అండ్ వైట్ వ్యాపారవేత్త గజ్జి మధు

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు, ఉన్నత లక్ష్యాలు సాధించాలి

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి



జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 09(ప్రభాత ఉదయం): జిల్లా కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (ధర్మకశీచ) లో సుమారు 100 మంది విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లా కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ( వైట్ అండ్ వైట్ అధినేత ) విద్యార్థినులకు సంక్రాంతి కానుకగా డ్రెస్సులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్జి మధు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఎన్నో వ్యక్తి గత సమస్యలు, కుటుంబ సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వ కాలేజీ లో చదివే వారు పండుగలకు బాధ పడకుండా సంతోషంగా గడిపేందుకు ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరికి ఇదే విదంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, సిడిసి మెంబర్ జైన వెంకటరమణ, గ్లోబల్ తెలంగాణ జనగామ జిల్లా సెక్రటరీ కృష్ణ జీవన్ బజాజ్, కళాశాల అధ్యాపకుల బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



క్రికెట్ పోటీల డ్రా తీస్తున్న బీజేపీ నాయకులు

# ఈ నెల 10,11 తేదీలలో స్వామి వివేకానంద స్వామి క్రికెట్ టోర్నమెంట్

రాజేంద్రనగర్, జనవరి 9 (ప్రభాత ఉదయం) : స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భం గా బీజేపీ రాజేంద్రనగర్ యువమోర్చ తరపున ఈ నెల 1011 తేదీలలో రాజేంద్రనగర్ లో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుంజ బాబురావు తెలిపారు. పోటీలకు సంబందించిన డ్రా లను శుక్రవారం రాజేంద్రనగర్ బీజేపీ కార్యాలయంలో తీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జి వైశ్రీధర్ పాల్గొన్నారన్నారు. 11వ తేదీ సాయంత్రం బహుమతుల ప్రదానం ఉంటు ందని, ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా ఆధ్యక్షుడు పంతంగి రాజూపాల్ గౌడ్ హాజరు కానున్నారన్నారు.

# ఓపెన్ మాన్యువల్‌కు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి: చల్లా ప్రభాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కుషాయిగూడ డివిజన్ ) జనవరి 09 ( ప్రభాత ఉదయం): కుషాయిగూడ ప్రధాన రహదారిపై ప్రమాద భరితంగా మారిన ఓపెన్ మ్యానువల్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని బిజెపి నాయకులు చల్లా ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బిజెపి నాయకులు చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రమాద భరితంగా ఉన్న ఓపెన్ మాన్యువల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ ప్రధాన రహదారిపై పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించేందుకై ఓపెన్ మాన్యువల్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మూడు నెలల క్రితం భారీగా కురిసిన వర్షాలకు కుషాయిగూడ ప్రధాన రహదారి పోచమ్మ గుడి మూలమలుపు నుంచి కృష్ణారెడ్డి నగర్ కాలనీ కమాన్ వరకు సాయి నగర్, కృష్ణారెడ్డి నగర్ కాలనీ, బంజారా కాలనీ, తాళ్ల కృష్ణమ్మ కాలనీతో పాటు పద్మావతి కాలనీ ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో జీహెచ్ఎంసీ అధికారులు పోచమ్మ గుడి మూలమలుపు వద్ద వరద నీరు వెళ్లేందుకు మాన్‌హోల్‌ను ఓపెన్ చేశారు. అట్టి మ్యానువలను మూసివేయడం మర్చిపోయారు. ప్రధాన రహదారి గుండా వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, స్థానికులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక బీజేపీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, ఉప్పల్ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే కాప్రా జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా పోచమ్మ గుడి నుంచి శుభోదయం కాలనీ ఫేజ్ 2 మీదుగా కాప్రా, నాగారం కాలువ వరకు నిర్మించాల్సిన బాక్స్ డ్రెయిన్ పనులను మధ్యలోనే నిలిపివేయడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని చెప్పారు. వాహనదారులు డిమార్ట్ రోడ్డు మీరుగా వెళ్లడంతో రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ఈ రహదారి గుండా ప్రతిరోజూ సుమారు 30 కాలనీలకు చెందిన ప్రజలతో పాటు మూడు ప్రధాన పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రయాణిస్తారని చెప్పారు . అధికారులు తక్షణమే స్పందించి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రేగొండ వెంకులు, పవన్ కుమార్, పిట్టల రాజు, దయానంద్, బండారి అనిల్, బాబు తదితరులు పాల్గొన్నారు.





## టిజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 1104 విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు

హైదరాబాద్, జనవరి 9(ప్రభాత ఉదయం) టిజిఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ని విద్యుత్ ఉద్యోగ 1104 యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సాయిబాబా , రాజేంద్ర నగర్ సర్కిల్ రీజనల్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ గౌడ్,యూనియన్ నాయకులు కలిసి డైరీ క్యాలెండరు, మేమెంటో అందజేశారు.



## ప్రతి ఒక్కరూ వ్యాపార రంగంలో రాణించాలి: బొంతు శ్రీదేవి యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ ) జనవరి 09 ( ప్రభాత ఉదయం ):- ప్రతి ఒక్కరు వ్యాపార రంగాల్లో రాణించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శుక్రవారం కుషాయిగూడ డివిజన్‌లోని నాగార్జున నగర్ కాలనీలో విజయలక్ష్మి టెక్స్టైల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొని విజయలక్ష్మి టెక్స్టైల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యాపార రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు వ్యాపార రంగాల్లో రాణించి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మమత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### డిజిపి శివధర్ రెడ్డికి

# హైకోర్టులో ఊరట

## నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, జనవరి (ప్రభాత ఉదయం) తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

**'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా**

**రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం**

**రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి**



కాకినాడ, జనవరి9 9 (ప్రభాత ఉదయం) కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉ ండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపీణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు. కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు. ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే గుర్తించి శిక్షించే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.




అభిరామ్ నేచురల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులకు టెక్నాలజీ లైసెన్స్ ను అందచేస్తున్న ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం

## అభిరామ్ నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్‌తో ఐఐఆర్ఆర్ టెక్నాలజీ ఒప్పందం

బుద్వేల్, జనవరి 9 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) డీఆర్ఆర్ ధాన్ 48 వరి రకానికి సంబందించిన టెక్నాలజీ లైసెన్సును శుక్రవారం తెలంగాణ కు చెందిన అభిరామ్ నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్ నిర్వాహకులు సందీప్ చందూరకు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం అందచేశారు. అనంతరం డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, డీఆర్అర్ ధాన్ 48 వరి రకం తక్కువ గ్లిజమిక్ ఇండెక్స్ ఉన్నం దున టైప్ -2 డయాబెటిస్ తో బాధపడే వ్యక్తులు తినడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ వరి రకం తక్కువ గ్లిజమిక్ ఇండెక్స్ తో పాటు అధిక జింక్ కలిగి ఉంటుందన్నారు. అభిరామ్ నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్ ఈ లైసెన్సు తీసుకోవడం ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆసక్తి గల వినియోగదారులకు డీఆర్ఎర్ దాన్ 48 రకం బియ్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. అదనంగా సంస్థ విత్తనాలను వృద్ధి సీడ్ బ్రాండ్ ద్వారా, బియ్యాన్ని బెటర్ గ్రేన్ బ్రాండ్ ద్వారా మార్కెట్ లో అందించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అభిరామ్ నేచురల్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈఓ అర్చన, ఐఐఅర్అర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



సంతకాలు చేస్తున్న అర్చన

# మహిళల సృజనాత్మకతను వెలికి తీసేవే ముగ్గులు: రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( హబ్సిగూడ డివిజన్ ) జనవరి 09 ( ప్రభాత ఉదయం ):- మహిళల సృజనాత్మకతను కనపరిచేటివే ముత్యాల ముగ్గులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం హాబ్సిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాలేరు నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముగ్గులు మన సంప్రదాయ కళలకు ప్రతీకలని, మహిళల సృజనాత్మకతను ప్రతిబింబించే గొప్ప వారసత్వమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సంస్కృతి పరిరక్షణకు తోడ్పడటంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. మహిళలు కళా సంస్కృతి రంగాల్లో ముందుండాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608